క్లుప్తంగా

కొత్త చట్టాలను రద్దుచేయాలి

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను నిలిపివేయాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా నాయకులు సీహెచ్ శ్రీనివాస్, ఉగ్గి బాలరాజు, జంగయ్య, రమేష్, ప్రసాద్, సురేష్, మహేష్ పాల్గొన్నారు.

ఆశ్రమానికి మారుతీ వ్యాన్ బహూకరణ

భువనగిరి రూరల్ : మండల పరిధిలోని రాయగిరిలో గల సహృదయ అనాథాశ్రమానికి హైదరాబాద్ కోఠి ఎస్‌బీఐ హెడ్ ఆఫీస్ ఆధ్వర్యంలో మారుతి వ్యాన్‌ను సోమవారం ఆశ్రమ నిర్వాహకులు యాకూబి, చోటులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా ఆశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులకు చేస్తున్న సేవలను గుర్తించి మారుతీవ్యాన్ అందజేశామన్నారు. కార్యక్రమంలో పలువురు ఎస్‌బీఐ సిబ్బంది ఉన్నారు.

7నుంచి 13వరకు ఆధ్యాత్మిక జ్ఞాన సప్తాహము

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 7 నుంచి 13 వరకు పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం ఆధ్వర్యంలో జ్ఞాన చైతన్యానంద స్వామిజీతో నిర్వహించనున్న ఆధ్యాత్మిక జ్ఞాన సప్తాహము కరపత్రాలను సోమవారం ఆధ్యాత్మిక జ్ఞాన సత్సంగం వ్యవస్థాపకులు రుద్ర పాండురంగ శాస్త్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బల్ల దుర్వాసులు, ఉపాధ్యక్షుడు సకినాల నాగయ్య, ప్రధానకార్యదర్శి గుర్రం కృష్ణ, కటకం నరహరి, మాచర్ల కష్టానందం, పుప్పాల నాగేశ్వర్, సీత సత్యనారాయణ, నోముల అశోక్, రాంచంద్రం, పుప్పాల నర్సింహ, చిట్టిపోలు గోవర్దన్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

యాదగిరిగుట్ట: ఈ నెల 7న రవీంద్రభారతీలో నిర్వహించనున్న దండోరా రజతోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం పట్టణంలోని బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేష్ , ఉపాధ్యక్షుడు గుర్రం మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి బూషి మహేష్, మండల అధ్యక్షులు వడ్లకొండ శ్రీకాంత్, మండల కార్యదర్శి దుబ్బాసి కుమారస్వామి, ఎల్లంకి స్వామి, సంగపాక నర్సింహ, మొగిలిపాక ప్రకాష్, దుర్గం మహేష్, ఇంజా స్వామి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గొప్పది

చౌటుప్పల్ :ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకులంలో సోమవారం నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయురాలు పద్మావతి పదవి విరమణ సన్మానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గురుకుల విద్యాలయ సంస్థ డిప్యూటీ సెక్రటరీ సీఎస్.ప్రసాద్, ప్రిన్సిపల్ కె.సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలి



ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

భువనగిరి రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటేనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నరాల నిర్మల అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం, ప్రజాప్రతినిధుల వీడ్కోలు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదవికే విరమణ ప్రజా సేవకు విరమన కాదన్నారు. ఐదు సంవత్సరాల పదవి కాలం ముగిసినప్పటికీ ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుండాలన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సామల వెంకటేశం, రాంపల్లి కృష్ణా గౌడ్, బొక్క కొండల్‌రెడ్డి, కంచి లలిత మల్లయ్య, కల్పన శ్రీనివాస్, ఉడుత శారద ఆంజనేయులు, పాశం శివానంద్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

శరద్‌యాదవ్ సేవలు మరువలేనివి

మోత్కూరు : కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం మోత్కూరులో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శరద్ యాదవ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, సోమేశ్వర్, నల్ల సతీష్, పురుగుల కృష్ణ, అల్లె యాదయ్య, పట్నూరి భద్రయ్య, బైరబోయిన కార్తీక్, అంజయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

- ఏళ్లుగా ఆలనాపాలన లేకపోవడంతో శిథిలావస్థకు చేరుతున్న భవనాలు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్న వైనం
- వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్



నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనం



శిథిలావస్థకు చేరుతున్న పాత తహసీల్దార్ కార్యాలయం

బొమ్మలరామారం : ప్రజల అవసరాలకు నిర్మించిన ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఏళ్లుగా వాటి ఆలనా పాలన కరువవడంతో భవనాలు దెబ్బతింటున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలు మారుతున్నాయి. మండలంలో ఇలాంటి భవనాలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి.

శిథిలావస్థకు భవనాలు

మండల కేంద్రంలో లక్షల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల , బీసీ హాస్టల్, పాత తహసీల్దార్ కార్యాలయాల భవనాలున్నాయి. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, తహసీల్దార్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించడంతో ఈ భవనాలు ఖాళీ చేసి నూతన భవనాల్లోకి మారడం.. బీసీ హాస్టల్ కూడా మూతపడడండంతో ఇప్పుడు ఈ భవనాలన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ భవనాల గురించి సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. అయితే బీసీ హాస్టల్ భవనాన్ని బస్టాండ్‌గా, షాపింగ్ కాంప్లెక్స్‌గా..పశు వైద్యశాలగా మార్చాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పాత తహసీల్దార్ కార్యాలయాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి టౌన్‌హాల్‌గా మార్చాలని కోరుతుండగా మండల కేంద్రానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయించి జూనియర్ కళాశాల భవనాన్ని డిగ్రీ కళాశాలగా మార్చాలని పలువురు కోరుతున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి



మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తీసుకురావాలి. ప్రజల అవసరాల మేరకు మార్పు చేస్తే మౌలిక వసతులు సమకూరి మండల కేంద్రం అభివృద్ధికి నోచుకుంటుంది. పాత భవనాలను ఐటీఐ కాలేజ్, పశువుల ఆస్పత్రి, టౌన్ హాల్‌గా మార్చాలి. – కట్టా శ్రీకాంత్ గౌడ్, బొమ్మలరామారం

భవనాలు శిథిలావస్థకు చేరుతున్నాయి



మండల కేంద్రంలో పలు ప్రభుత్వ భవనాలు ఉపయోగించకపోవడంతో శిథిలావస్థకు చేరుతున్నాయి. దీంతో అసాంఘిక కార్యాకలాపాలు అడ్డాలుగా మారుతున్నాయి. భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరుతున్నాం. –జూపల్లి భరత్, బొమ్మలరామారం

మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కోటి రూపాయల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీరోడ్లు, సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణిబాలనర్సింహ, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, వనం హర్షిణీచంద్రశేఖర్, ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, బడుగు రమేష్, గోగు పద్మాసత్తయ్య, తాజా మాజీ సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, ముత్యాల సుజాత, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల క్రిష్టారెడ్డి, రమేష్, వెంకటరాజిరెడ్డి, గోదాసు పృథ్వీ రాజ్, ఎండీ అక్రం పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులపై అవగాహన సదస్సు

యాదగిరిగుట్ట రూరల్: పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యాత్ర, ప్రజా పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉపాధిహామీ పనులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చీర శ్రీశైలం, అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో గ్రామాల్లో కూలీలకు వంద రోజుల పని గ్యారంటీ వచ్చిందన్నారు. అనంతరం క్లైమెంట్ చేంజ్‌పై అవగాహన కల్పించేందుకు యాక్షన్ ఎయిడ్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాత్ర డైరెక్టర్ సురుపంగ శివలింగం, ఎంపీడీఓ నవీన్ కుమార్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీఓ చంద్రశేఖర్, ఏపీఓ నారాయణ, కేసరి యూత్ అధ్యక్షుడు రేగు బాల్‌నర్సయ్య, అంబుడ్స్ మెన్ వేణు, ఈసీ రాజశేఖర్, టీఏ వెంకట్ నారాయణ రెడ్డి, ప్రేమలత పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



భువనగిరి : వైద్యులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు భార్గవ్, రమ్య, నజీయా, అజయ్‌కుమార్, కరుణ్‌రెడ్డి, అనిల్‌కుమార్, పారిజాతలను సన్మానించారు కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, రత్నపురం శ్రీశైలం,రాళ్లబండి కృష్ణ, యువమోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, రమేష్, మల్లికార్జున్, కదారి కృష్ణ, ఎండీ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు పట్టణంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్‌లు ప్రభాకర్, సౌజన్య, మహేష్, అశోక్, సిద్దులు, ఉపేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. వైద్యసిబ్బంది డాక్టర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ డాక్టర్ బి.వీరన్న, డాక్టర్లు స్వేతాప్రియాంక, మాధవాచారి, లింగమల్లు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో డాక్టర్స్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొసునం రాంరెడ్డిల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన వేడుకల్లో వైద్యులను సన్మానించారు.

ఉచిత వైద్యశిబిరం

బీబీనగర్: వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకోని మండల కేంద్రంలో సోమవారం ఉషోదయ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్, సీనియర్ సిటిజన్స్ సత్యనారాయణ, ఆంజనేయశర్మ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆలేరు మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రతిఒక్కరూ గ్రామాల అభివృద్ధికి భాగస్వాములు కావాలన్నారు. మండలంలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. తాగునీటి కల్పన కోసం నియోజకవర్గానికి రూ.4 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ధరణి సమస్యల పరిష్కారంలో ఆలేరు వెనకబడి ఉందని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలల్లో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉండడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవీ కాలం ముగుస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మండల పరిషత్ ఆవరణలో మొక్కలు నాటారు. మండలంలో ని శారాజీపేట గ్రామంలో వెటర్నటీ ఆసుపత్రి భవనాన్ని, కొలనుపాక గ్రామంలోని బుడగ జంగాల కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధమల్ల అశోక్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రైతులకు మొక్కల పంపిణీ

మోటకొండూర్: మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సోమవారం అటవీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మామిడి, వెదురు, సరుగుడు, శ్రగంధం మొక్కలను పంపిణీ చేశారు. అటవీ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. అటవీ వ్యవసాయ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య మాట్లాడుతూ శ్రీగంధం, వెదురు, మామిడి మొక్కల సాగుతో అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సుబ్బూరి సూజాత, రమేష్, సురేష్, సంధ్య, బుగ్గ వెంకటేష్, వీరమల్లేష్, మైసయ్య, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌లకు శంకుస్థాపన



హాజీపూర్‌లో ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

బొమ్మలరామారం : మండలంలోని వివిధ గ్రామాల్లో జెడ్పీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సోమవారం జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి శంకుస్థాపన చేశారు. బొమ్మలరామారం, హాజీపూర్, ప్యారారం, సోలీపేట్ గ్రామాల్లో ఓపెన్ జిమ్‌ల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, ఎంపీటీసీలు ఫక్కీరు రాజేందర్ రెడ్డి. వెటర్నరీ డాక్టర్ సునీత, వెంకటేష్‌గౌడ్, చిమ్ముల రవీందర్ రెడ్డి, పూడూరి నవీన్ గౌడ్,జూపల్లి భరత్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



అదనపు తరగతి గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరి రూరల్ : సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బస్వాపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండలంలోని హన్మాపురం, అనాజీపురం, ముత్తిరెడ్డిగూడెం , పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న బీఎన్ తిమ్మాపురం గ్రామ బాధితులను ఆదుకోవాలని ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, ఎలిమినేటి కృష్టారెడ్డి, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్ల య్య, పాశం శివానంద్, మట్ట నర్సింహ, చుక్క స్వామి, ఎలిమినేటి కృష్టారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, విద్యా కమిటీ చైర్మన్లు కె.బాలమణి, మాజి ఎంపీపీ తోటకూరి వెంకటేష్‌యాదవ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, అశోక్, రాంపల్లి కృష్ణాగౌడ్, మాకోలు సత్యం, గునుగుంట్ల కల్పన శ్రీనివాస్, ఎర్రబోయిన రమేష్ యాదవ్, కొండా స్వామి, రాంపల్లి చంద్రం, శ్రీను, అబ్బయ్య, పులిగిల్ల బాలయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన పి.వెంకట్‌రెడ్డికి మంజూరైన రూ.2 లక్షల 50 వేల ఎల్‌ఓసీని సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గును గుంట్ల కల్పన శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మైలారం వెంకటేశం, మల్లేశం, బొల్లెపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సాగుచేసే ప్రతి ఎకరాకు 'రైతు భరోసా' ఇవ్వాలి



భూదాన్‌పోచంపల్లి: మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారిణి అనురాధ

భూదాన్‌పోచంపల్లి: సాగు చేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని సోమవారం పట్టణ కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతుభరోసా పథకం పై నిర్వహించిన రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రైతులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. జిల్లా వ్యవసాయాధికారిణి అనురాధ మాట్లాడుతూ ఈ నెల 5వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పీఏసీఎస్ కేంద్రాల్లో రైతుభరోసా పథకంపై రైతు అభిప్రాయ సేకరణ చేస్తున్నామని తెలిపారు. వరినాట్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి ఏజాజ్ అలీఖాన్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, సహకార శాఖ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి, పీఏసీఎస్ సీఈఓ సద్దుపల్లి బాల్‌రెడ్డి, డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నల్ల కిష్టమ్మ, సిద్దగోని రాజమల్లేశ్, ఏగును శ్రీనురెడ్డి, కూసుకుంట్ల అవివేలు, కొండల్‌రెడ్డి, ఏఈఓలు పాల్గొన్నారు.

పది ఎకరాలకే రైతుభరోసా ఇవ్వాలి

అడ్డగూడూరు : 'పది ఎకరాల్లోపు రైతులకే రైతుభరోసా పథకం వర్తింపజేయాలి.. అది కూడా పంటలు సాగు చేస్తేనే ఇవ్వాలని సోమవారం మండలంలోని పీఏసీఎస్‌లో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రైతులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. రైతు భరోసా పథకంపై రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపిస్తామని రేణిగుంట పీఏసీఎస్ డీసీఓ నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, శైలజ, ఏఓ అరుణకుమారి, సీఈఓ వెంకటేశ్వర్లు, , ఏ ఈఓలు దయాకర్, శ్వేత, నవనిత, డైరెక్టర్లు బైరెడ్డి అశోక్ రెడ్డి, భిక్షం, రైతులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో సోమవారం రైతు భరోసా పథకంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పి. నాగమణి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, ఏఓ సుబ్బూరు సుజాత పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై 'సీపీఎం పోరుబాట'



భువనగిరి రూరల్: ముస్త్యాలపల్లిలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

భువనగిరి రూరల్ : గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ముస్త్యాలపల్లిలో పల్లె పల్లెన పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం వేసిన సీసీ రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. సర్పంచ్‌లు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో రైతుల పొలాలకు విద్యుత్ తీగలను ఇళ్లపై నుంచి తీసుకుపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గ్రామంలో ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, కల్లెం లక్ష్మీనర్సయ్య, దేవయ్య, రాజు, చంద్రయ్య, రమేష్, భాస్కర్, మోహన్, సిర్పంగి కుమార్, యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

మోత్కూరు : మోత్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకుడు పైళ్ల యాదగిరిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోజుకు సుమారు 100 మంది ఔట్ పేషెంట్లు వస్తున్న ఒక్క వైద్యుడే సేవలు అందిస్తుండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, యాదయ్య, మెతుకు అంజయ్య, కొంపల్లి గంగయ్య, మాంద్ర చంద్రయ్య, కందుకూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరచాలి

రామన్నపేట : పట్టణ కేంద్రంలో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరచాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. సోమవారం రామన్నపేట పట్టణంలో పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు పోరు యాత్రను నిర్వహించారు. చిట్యాల-భువనగిరిరోడ్డుపై కెనరా బ్యాంక్ సమీపంలో నిలిచిన వర్షపు నీటిని పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. విజయ ఆసుపత్రి సమీపంలోని మురుగు నీటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, పట్టణ కార్యదర్శి గాదె నరేందర్, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, గొరిగె సోములు, పిట్టల శ్రీనివాస్, లెనిన్, పుట్టల ఉదయ్, మురళీ, శేఖర్, నరేష్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి

వలిగొండ : మండలంలోని ప్రొద్దుటూరు లింగరాజుపల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో పల్లెపల్లెన పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామీ, ఈర్లపల్లి ముత్యాలు,ఏలే కృష్ణ, పలుసం లింగం, పెద్దబోయిన నరసింహ, గడ్డం సుదర్శన్,బత్తుల పురుషోత్తం,నర్సింహ,ముత్యాలు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి నుంచి చిన్నకొండూర్ రోడ్డును జెడ్పీ ఉన్నత పాఠశాల వరకు రెండు వరసలుగా విస్తరించాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ పలువురు నాయకులు, బాధితులు సోమవారం ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, తాడూరి శిరీషపరమేష్, బొడిగె అరుణబాలకృష్ణ, భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, కాసుల వెంకటేశం, వరగంటి రాజేందర్, బొబ్బిళ్ల శ్రీరాములు, లక్ష్మీనారాయణ, చింతకింది అంజయ్య పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

అడ్డగూడూరు: పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉప్పుల శాంతికుమార్, ఎహెచ్ వంశీ, కళ్యాణ్, వినయ్, లక్ష్మీనివాస్, శివరాజ్,రాకేష్ పాల్గొన్నారు.

విద్య, వైజ్ఞానిక సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరి : పట్టణ కేంద్రంలో ఈ నెల 14,15వ తేదీల్లో నిర్వహించనున్న విద్య, వైజ్ఞానిక సదస్సును జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు కోరారు. సోమవారం స్థానిక ఓ ప్రైవేటు కళాశాలలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేముల అశోక్, నాగరాజు, ఈర్ల రాహుల్, ఈర్ల రాహుల్, జగన్‌నాయక్,విష్ణు, అభిషేక్, ప్రణయ అనుషా పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని గిరి ప్రదక్షిణ

యాదగిరిగుట్ట: ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుతూ పట్టణ ఆటో కార్మికులు సోమవారం యాదాద్రి ఆలయం చుట్టు గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం వైకుంఠద్వారం వద్ద కొబ్బరికాయలు కొట్టి, పూజలు నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

మర్రి ప్రమీలకు నివాళి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహా రెడ్డి తల్లి మర్రి ప్రమీల సంతాప సభను సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, పాక మల్లేశ్‌యాదవ్, భారత లవకుమార్, రాఘవరెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, వెంకటేశం, రమేశ్, ప్రకాశ్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని ధర్నా

భువనగిరి రూరల్ : అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలని బీజేపీ రజక సంఘం జిల్లా కన్వీనర్ కొత్తపల్లి బాలకిషన్ అన్నారు. సోమవారం మండలంలోని అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాటి రేవతి, టి.విజయలక్ష్మి, నర్సింహ, మంజుల, రేఖ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌విండో చైర్మన్‌కు సన్మానం

మోత్కూరు : మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లును మోత్కూరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్లు మిట్టపల్లి నగేష్, సోమనర్సయ్య, బుస్స శ్రీనివాస్, సోమ వెంకటేశ్వర్లు, తీపిరిశెట్టి రాజవీరయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీకి..

బీబీనగర్: బీబీనగర్ మండల ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ గోళి ప్రణీతల,వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డిలను సోమవారం ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ హరిశివకుమార్, పీఆర్‌ఏఈ నర్సింహ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

మోత్కూరు : అడ్డగూడూరు ఎంపీడీఓ శంకరయ్యను మోత్కూరు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా నియమిస్తూ జెడ్పీ సీఈఓ శోభారాణి ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం మోత్కూరు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శంకరయ్య బాధ్యతలు స్వీకరించారు. మోత్కూరు ఎంపీడీగా విధులు నిర్వహించిన పో రెడ్డి మనోహర్‌రెడ్డి ఇటీవల పదవీ విరమణ పొందారు.

భూదాన్‌పోచంపల్లి : ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్‌గా ఏపాల సత్యనారాయణ రెడ్డి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సూపరింటెండెంట్‌గా పనిచేసిన చంద్రమౌళి పదవీ విరమణ పొందారు .

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : రైతు సంఘం మండల కమిటీని సోమవారం మున్సిపల్ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాటి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పసునూరి చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దడిపల్లి ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా చింతల కృష్ణారెడ్డి, సభ్యులుగా ఎన్నం వెంకట్ రెడ్డి, మెండు శేఖర్‌రెడ్డి, పానుగుల్ల రమేష్‌ల ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఉన్నారు.

ప్రతి గ్రామానికి బస్సులు నడపాలి

రామన్నపేట : ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడపాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎల్.రాజు డిమాండ్ చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకు బస్సులను నడపాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సోమవారం సుబాష్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పుట్టల ఉదయ్‌కుమార్, గట్టు నరేష్, శివ మణిచందన్, సన్ని, ఆదిత్య పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 4న గ్రామ గ్రామాన దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించారు. గొర్రెల మేకల పెంపకందారుల సంఘం సమావేశాన్ని దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి,మద్దెపురం బాలనర్సయ్య,కల్లూరి నగేష్,జిల్లా సహాయ కార్యదర్శులు కొండె శ్రీశైలం, సత్యనారాయణ పాల్గొన్నారు.